REGD: NO. H 18 ఏడు ప్రతి 0-20 పై. 23-4-65 శుక్రవారం

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 16

# దుస్థితికి అందరూ బాధ్యులే!

## తిమ్మారెడ్డి విమర్శలు-ముఖ్యమంత్రి మందలింపు-లక్ష్మణదాసు క్రొత్త సిద్ధాంతం

(మా హైదరాబాదు విలేఖరి)

ప్రదేశకాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులకూ, ఆహారమంత్రి బలరామరెడ్డిగారికి మధ్య జరుగుతున్న వివాదాన్ని, ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు బహిరంగంగా నిరసించారు.

నిర్దుష్టమైన విషయమేదీ లేకుండానే ఈ వివాదం జరుగుతున్నదనీ, ఇలా మాటిమాటికీ పత్రికాముఖంగా ప్రకటనలు చేస్తున్నందువల్ల ఎవరూ "పెద్దవారైపోరు" అని ముఖ్యమంత్రి చెప్పారు. తిమ్మారెడ్డిగారికి ఆయన కార్యదర్శి లక్ష్మణదాసుగారికీ ఇరువురికీ ఇది దెబ్బ. ఇంతటితోనైనా ఈ ప్రకటనలు, విమర్శలు ఆగిపోతాయేమో చూడాలి.

ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులైన నాటి నుంచే తిమ్మారెడ్డిగారు వ్యవసాయశాఖపై విమర్శ ప్రారంభించారు. ఈమధ్య పబ్లిక్ వర్క్సు శాఖపైనకూడా దాడిచేయనారంభించారు. బలరామరెడ్డిగారిని విషయమై ఒకటి రెండుసార్లు ప్రశ్నిస్తే, ఆయన "వివాదం ఎందుకండీ" అని విలేఖర్లతో అన్నారు. కాని ఇలా బహిరంగంగా విమ



ర్శించ పూనుకొనడం అనుచితమనీ, దాన్ని ఆపు చేయించమనీ, ముఖ్యమంత్రికి తమ అనమ్మతిని బలరామరెడ్డిగారు రెండు మూడు మాసాల క్రితం తెలియజేసిన విషయం లోకవిదితమే.

గతవారం, గాంధీభవన్‌లో యువకర్షకుల సమావేశంలో (ఈ సమావేశంలో కర్షకుల్లాంటి వారెవరూ కనపడలేదు, తిమ్మారెడ్డిగారిలాంటి రాజకీయవాదులు తప్ప) తిమ్మారెడ్డిగారి విమర్శ చాలా ఘాటుగా సాగింది. ఎరువులపంపిణీ సక్రమంగా జరగడంలేదనీ, అందులో కల్తీలుంటున్నాయనీ, ఎరువుల సరఫరా పంపిణీ గురించి ప్రభుత్వం వాస్తవాలను కప్పిపెడుతున్నదనీ, అసత్యాలనే ప్రజలకు చెబుతున్నారనీ, చెరువులు మొదలైన నీటివనరులక్రింద ఎంత సాగయేదీ, ఎంత భూమికి నీరు లభించేదీ అధికార్లు చెప్పడం లేదనీ, ఇందుకు ఉదాహరణగా గోదావరి జిల్లాలో రెండవపంటకు మరిరెండులక్షల ఎకరాలకు అదనంగా నీరుందని రైతులు మొరపెట్టుకుంటున్నా, నీరులేదని ఇంజనీర్లు చెబుతున్నారనీ, కానీ, రైతులు అనధికారికంగా ఇంతభూమికీ నీరుపారుదల పొందుతున్నారనీ, ఈ నీరంతా యెక్కడనుంచి వచ్చింది?, ఈనీటివాడకాన్ని క్రమబద్ధంచేసి రైతులపైన పెనాల్టీలువేయడం యెందుకు మానకూడదనీ, శ్రీ తిమ్మారెడ్డి ప్రశ్నించారు.

—తరువాయి 7-వ పేజీలో



నెల్లూరులో జరిగిన కవిత్రయ జయంతుల సందర్భంలో శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారినుండి సన్మానం పొందుతున్న శ్రీ భోయి భీమన్న.

(ఫోటో: ఎతిరాజ్)

వేమూరు ఉపఎన్నిక

# ఇది మంత్రి ఆలపాటి-తద్వ్యతిరేకులమధ్య పోరాటమా?

(ఒక రాజకీయ పరిశీలకుడు)

వేమూరు బై ఎలక్షన్ ఫలితాలు గుంటూరుజిల్లా కాంగ్రెసు రాజకీయ రథసనేగాకుండా, వివిధపార్టీల సత్తానుకూడా బయటవేసి, రానున్న జనరల్ ఎన్నికలలో గుంటూరుజిల్లా పరిస్థితి యెట్లావుంటుందో తెలుసుకొనను సహాయకారి కావచ్చును.

రానున్న ఈ పదిరోజులలో మార్పు చెందితేతప్ప, నేడు అచ్చట జరుగుచున్న ఎన్నికలతీరుచూస్తే కాంగ్రెసుమధ్య, ప్రతి

—తరువాయి 7-వ పేజీలో


# స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా

నెల్లూరుజిల్లా కోవూరుప్రాంత ప్రజలకు అన్ని రకాలైన బ్యాంకింగ్ వసతులను, వసరులను కల్పించే వుద్దేశ్యంతో

కోవూరులో స్టేట్‌బ్యాంకి బ్రాంచి

26-4-65 తేది సోమవారంనాడు ప్రారంభింపబడును.

డిపాజిట్లపై వడ్డీరేట్లు యీ క్రిందివిధముగా వుండును:

| | | | |
|---|---|---|---|
| సేవింగ్స్‌బ్యాంకు అకౌంట్లు | .... | .... | 4% సంవత్సరానికి |
| సేవింగ్స్‌బ్యాంకు డిపాజిట్లు | .... | .... | 5% ,, |
| **స్వల్పకాల డిపాజిట్లు:** | | | |
| అ) 14 రోజుల పరిమితివరకు | | | వడ్డీ చెల్లించబడదు. |
| ఆ) 15 రోజులనుండి 45 రోజులవరకు | | | 1½% సంవత్సరానికి |
| ఇ) 46 రోజులనుండి 90 రోజులవరకు | | | 3% ,, |
| **ఇతర కాలపరిమితి డిపాజిట్లు:** | | | |
| ఈ) 91 రోజులు అందుకు పైబడి 6 నెలలకులోపుగా | | | 5% ,, |
| ఉ) 6 నెలలు అందుకు పైబడి 12 నెలలకులోపుగా | | | 5½% ,, |
| ఊ) 12 నెలలు అందుకు పైబడి 24 నెలలకులోపుగా | | | 6% ,, |
| ఋ) 24 నెలలు అందుకు పైబడి 36 నెలలకులోపుగా | | | 6¼% ,, |
| ౠ) 36 నెలలు అందుకు పైబడి 60 నెలలకులోపుగా | | | 6½% ,, |
| ఎ) 60 నెలలు అందుకు పైబడినకాలం | | | 7% ,, |


ఆంధ్రుల నవ్యతనుచాటే మరో సన్నివేశం

# హైదరాబాదులో అఖిలభారత రచయిత్రుల మహాసభ

( మా హైదరాబాదు విలేఖరి )

శ్రీమతి విజయలక్ష్మీపండిట్ వచ్చే వారం హైదరాబాదు వస్తున్నారు. వారి రాక ఆంధ్ర మహిళాలోకానికేకాక, మన రాజకీయలోకానికికూడా సంచలనాత్మకమవుతుందని భావించవచ్చును.

నెహ్రూగారి నిర్యాణానంతరం ఖాళీపడిన అలహాబాదు పార్లమెంటరీ స్థానానికి ఎవరిని నిలబెట్టి కాంగ్రెసు ప్రతిష్ఠను, స్వర్గీయ నాయకుని గౌరవాన్ని ఎలా పరిరక్షించు

—తరువాయి 6-వ పేజీలో


## దున్నపోతులు విక్రయం

దున్నపోతులు నాటువి, ముర్రా జాతి కల్తీవి, పైజాతీగా చాలా తక్కువ ధరలకు ముద్దూరుపల్లెలో విక్రయించబడును.

వివరములకు:-

నెల్లూరు వెంకటరెడ్డి,
ముద్దూరుపల్లె,
రాపూరు తాలూకా.




